మండలాభివృద్ధికి కృషి చేయాలి

నార్నూర్, నవంబర్ 6 : మండలాభివృద్ధికి సమన్వయంతో కృషి చేయాలని మండల ప్రత్యేకాధికారి గంగాధర్ అన్నారు. నీతి ఆయోగ్‌లో భాగంగా జలశక్తి కార్యక్రమాన్ని ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నార్నూర్ మండలాన్ని అభివృద్ధి పర్చేందుకు ప్రభుత్వం నీతి ఆయోగ్‌లో ఎంపిక చేసిన విషయాన్ని గుర్తు చేశారు. అధికారులు సమన్వయంతో అభివృద్ధికి కృషి చేయాలన్నారు. సమావేశంలో తహసీల్దార్ జాడి రాజలింగం, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ శ్రీనివాస్, ఎంపీవో స్వప్నశీల, ఐసీడీఎస్ సీడీపీవో శారద, ఈజీఎస్ ఏపీవో జాదవ్ సురేశ్, వ్యవసాయ అధికారి గిత్తే రమేశ్, సుపరింటెండెంట్ గంగాసింగ్ పాల్గొన్నారు.

స్టాపర్ సూచన బోర్డులు అందజేత

ఎదులాపురం, నవంబర్ 6 : ఆదిలాబాద్‌కు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, టీఎంటీ కంపెనీ డీలర్ ఓంప్రకాశ్ తన వంతుగా ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు రూ.3 లక్షల విలువ గల 20 స్టాపర్లు సూచన బోర్డులను బుధవారం జిల్లా ఎస్పీ గౌష్ ఆలం సమక్షంలో అందజేశారు. కార్యక్రమంలో అమిత్ అగర్వాల్, గజానంద్ అగర్వాల్, ఆదిలాబాద్ డీఎస్పీ జీవన్ రెడ్డి, పట్టణ సీఐలు సునీల్, కరుణాకర్, ప్రణయ్, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

13 నుంచి శ్రీ లక్ష్మీనారాయణ స్వామి బ్రహ్మోత్సవాలు

జైనథ్, నవంబర్ 6: జైనథ్‌లోపి అతి పురాతనమైన శ్రీ లక్ష్మీనారాయణ స్వామి బ్రహ్మోత్సవాలు కార్తీక శుద్ధ ద్వాదశి ఈ నెల 13 నుంచి ప్రారంభం కానున్నాయని బుధవారం ఆలయ కమిటీ ఈవో వామన్‌రావ్ తెలిపారు.. ఈ నెల 13న స్వామి వారి కల్యాణోత్సవం, గరుడ ప్రసాద వితరణ (నగర భోజనం), 15వ తేదీన స్వామికి ఆలయ ఆవరణలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు, 20న రథోత్సవ మహోత్సవం, పెద్ద రథంపై దేవత విగ్రహాలను ఊరగింపు శోభాయాత్ర, 20 నుంచి 27 వరకు పాటు జాతర ఉంటుందని పేర్కొన్నారు.

టీయూటీఎఫ్ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి

తాంసి(భీంపూర్), నవంబర్ 6: ఆదిలాబాద్‌లోని టీటీడీ కల్యాణ మండపంలో ఈ నెల10వ తేదీన నిర్వహించే టీయూటీఎఫ్ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని టీయూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్ పిలుపునిచ్చారు. బుధవారం భీంపూర్‌లో రాష్ట్ర మహాసభకు సంబంధించిన పోస్టర్‌ను ఎంఈవో శ్యాం సుందర్‌తో కలిసి విడుదల చేశారు. కార్యక్రమంలో భీంపూర్ మండలాధ్యక్షుడు శివారెడ్డి, అసోసియేట్ అధ్యక్షుడు రాజు, కాంచన, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ట్రైనీ కలెక్టర్‌కు సన్మానం

ఉట్నూర్, నవంబర్ 5: ఉట్నూర్ ఇన్‌చార్జి తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న ట్రైనీ కలెక్టర్ అభిజ్ఞాన్ మాలవీయను బుధవారం బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు ధరణి రాజేశ్ శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో సోషల్ మీడియా ఇన్‌చార్జి బాబా శ్యాం, దినేశ్, కృష్ణ పాల్గొన్నారు.

ట్రిపుల్ ఐటీ విద్యార్థులకు అమ్మవారి నిత్య పూజల్లో పాల్గొనే అవకాశం

బాసర, నవంబర్ 6 : బాసర ట్రిపుల్ఐటీ విద్యార్థులు సరస్వతీ అమ్మవారి ఆలయంలో నిత్యపూజల్లో పాల్గొనే అవకాశాన్ని కల్పించినట్లు ఇన్‌చార్జి వీసీ గోవర్ధన్ తెలిపారు. బుధవారం ఆలయ ఈవో విజయరామారావు, వైదిక బృందం ఆలయ ప్రధాన అర్చకులు సంజీవ్, పూజారీ వేదపండితులు నవీన్‌లు ట్రిపుల్ ఐటీలో ఇన్‌చార్జి వీసీ గోవర్ధన్‌ను కలిసి ఆలయ విశిష్టతను వివరించారు. అనంతరం వీసీకి అమ్మవారి తీర్థప్రసాదములు అందజేసి సత్కరించారు.

దేవాపూర్ సమీపంలో గల పంగిడి, పిప్పరి పరిధిలో టిప్పర్‌లో మొరం నింపుతున్న జేసీబీ

యథేచ్ఛగా మొరం తవ్వకాలు

తలమడుగు, నవంబర్ 6 : తలమడుగు మండలంలో మొరం తవ్వకాలు ఇష్టారాజ్యంగా కొనసాగుతున్నాయి. దేవాపూర్, కజ్జర్ల, గడ్డిగుట్ట ప్రాంతాల్లో అక్రమార్కులు భారీగా తవ్వకాలు చేపడుతున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కజ్జర్ల శివారులో పేదలకు భూములను పంపిణీ చేసింది. గుట్టలు, బండలతో కూడినవి కావడంతో అవి వ్యవసాయానికి యోగ్యంగా లేకపోవడం అక్రమార్కులకు కలిసొచ్చింది. ఆ భూములను తక్కువ ధరకు కొనుగోలు చేయడంతోపాటు ఎందుకు పనికిరాని భూములు కావడంతో కొంత డబ్బులిచ్చి తవ్వకాలు జరుపుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో అటవీ ప్రాంతాల్లో కూడా తవ్వకాలు చేపడుతున్నారు. కజ్జర్ల నుంచి మొరం సరఫరా అవుతున్నది. జేసీబీలతో తవ్వుతూ టిప్పర్లతో మొరం తరలిస్తున్నారు. పొలాల పక్క నుంచి వెళ్తుండడంతో దుమ్ము, దూళి కారణంగా పంటలు పాడవుతున్నాయి. పొలాలకు వెళ్లడానికి వేసుకున్న దారులు కూడా దెబ్బతింటున్నాయి. మొరం తవ్వకాలను ఆపాలని ఫిర్యాదు చేసిన ఫలితం లేదని రైతులు పేర్కొంటున్నారు. 8 నుంచి 10 మీటర్ల లోతు వరకు తవ్వకాలు జరుపుతుండడంతో భారీ గుంతలు ఏర్పడి ప్రమాదాలకు నిలయంగా మారుతున్నాయి. అధికారులు స్పందించి తవ్వకాలకు అడ్డు కట్ట వేయాలని రైతులు, స్థానికులు కోరుతున్నారు. ఈ విషయమై తహసీల్దార్ రాజ్‌మోహన్‌ను అడుగగా.. మైనింగ్ శాఖ అధికారులతో కలిసి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

తేమ పేరుతో మోసం చేస్తే ఊరుకునేది లేదు

నేరడిగొండ, నవంబర్ 6 : పత్తి రైతులను తేమ పేరుతో మోసం చేస్తే ఊరుకునేది లేదని బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ సీసీఐ అధికారులు, వ్యాపారులను హెచ్చరించారు. బుధవారం నేరడిగొండలోని శ్రీదర్శన్ జిన్నింగ్ మిల్లులో పత్తి కొనుగోలును ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, వైస్ చైర్మన్ మహేందర్‌రెడ్డి, వీడీసీ చైర్మన్ రవీందర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల కన్వీనర్ శివారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ గంగారెడ్డి, వైస్ చైర్మన్ వసంత్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ సాబ్లే నానక్‌సింగ్, మాజీ సర్పంచ్ వెంకటరమణ, నాయకులు సురేందర్, శ్రీనివాస్‌రెడ్డి, పవన్, సదానందం, సీసీఐ అధికారులు పాల్గొన్నారు.

కుల గణన సర్వే పరిశీలన

నేరడిగొండలో అధికారులు చేపడుతున్న కుల గణన సర్వేను బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ పరిశీలించారు. సర్వే తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఎంపీడీవో రజ్వీర్, ఎంపీవో లక్ష్మణ్ ఉన్నారు.

ఉపాధ్యాయులు హాజరుకావాలి

ఆదిలాబాద్‌లోని టీటీడీ కల్యాణమండపంలో ఈ నెల 10వ తేదీన నిర్వహిస్తున్న తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ రాష్ట్ర మహాసభలకు మండలంలోని ఉపాధ్యాయులు హాజరు కావాలని టీయుటీఎఫ్ మండల కార్యదర్శి కిరణ్‌కుమార్ పిలుపునిచ్చారు. నేరడిగొండలో ఎమ్మెల్యే జాదవ్ అనిల్ మహాసభలకు సంబంధించిన పోస్టర్ విడుదల చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వైద్య సురేశ్, మండల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

బోథ్, నవంబర్ 6: కౌట గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు బద్ధం మోహన్ రెడ్డి, సున్నపు రమేశ్, వెండి లక్ష్మి ఇటీవల మృతి చెందారు. బాధిత కుటుంబ సభ్యులను బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

ఇచ్చోడ, నవంబర్ 6 : సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా అన్నారు. బుధవారం ముక్రా(కే)లో పర్యటించారు. గ్రామంలో చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే సమగ్ర ఎన్యుమరేటర్లు చేపట్టిన ఇంటింటి సర్వేను పర్యవేక్షించారు. ఇళ్లకు స్టిక్కర్లను అతికించారు. గేర్జం గ్రామంలో ఇండ్ల జాబితా సర్వే సరిగా నిర్వహించకపోవడంతో, స్టిక్కర్లపై సరైన వివరాలు నమోదు చేయకపోవడంతో ఎంపీడీవో లక్ష్మణ్, ఏవో కైలాస్, పంచాయతీ కార్యదర్శి సయ్యద్ ఏజాజ్ హస్మికు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వివరాలు తప్పనిసరిగా ఫారంలో నమోదు చేయాలి, దీనికి విరుద్ధంగా స్టిక్కర్‌లో నమోదు చేయకపోవడం, పేర్లు తప్పుగా నమోదు చేయడం స్వయంగా గమనించిన్న కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు ఎక్కడెక్కడ పొరపాట్లు ఉన్నాయో చూసి వాటిని సరి చేయాలని ఆదేశించారు. అనంతరం కలెక్టర్‌ను మాజీ సర్పంచ్ మీనాక్షి సన్మానించారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో జితేందర్ రెడ్డి, తహసీల్దార్ సత్యనారాయణ, ఎంపీటీసీ సుభాష్ పాల్గొన్నారు.

సిరికొండలో..

సిరికొండ మండలం కోసుపటేల్ గూడలో నిర్వహించిన సర్వేను మండల ప్రత్యేకాధికారి డీఎల్‌పీవో ఫణిందర్ పరిశీలించారు. ఎన్యుమరేటర్లు వివరాలు నమోదు, స్టిక్కర్ అతికిస్తున్న తీరును పరిశీలించి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పర్ణాళిక, కారోబార్ జలపతి రావ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

నిర్మల్ అర్బన్, నవంబర్ 6 : నిర్మల్‌లోని శాంతినగర్‌కాలనీ, జర్నలిస్ట్ కాలనీ, శ్రీనగర్ కాలనీతో పాటు అన్ని కాలనీల్లో ఐకేపీ సిబ్బంది ఇంటింటికీ తిరుగుతూ సర్వే వివరాలను నమోదు చేసుకున్నారు. కుటుంబ సర్వేను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు సూచించారు.

సోన్, నవంబర్ 6 : కులగణన సర్వేను ప్రతి ఇంటికి వెళ్లి పకడ్బందీగా నిర్వహించాలని జడ్పీ సీఈవో గోవింద్ అన్నారు. సోన్, నిర్మల్ మండలాల్లోని గంజాల్, చిట్యాల్, ముజ్గి గ్రామాల్లో అధికారులు చేపడుతున్న సర్వేను ఆర్డీవో రత్నకల్యాణి, తహసీల్దార్ సంతోష్ పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీవో కలీం, ఏపీవో తుల రామకృష్ణ పాల్గొన్నారు.

ముథోల్, నవంబర్ 6: ముథోల్‌తో పాటు పలు గ్రామాలలో నిర్వహిస్తున్న కుటుంబ సర్వేను నోడల్ అధికారి శ్రీనివాస్ పరిశీలించారు. సిబ్బందికి సూచనలు, సలహాలు ఇచ్చారు. ఆయన వెంట ఎంపీడీఓ శివకుమార్, తదితరులు ఉన్నారు.

దస్తురాబాద్, నవంబర్ 6 : మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో అధికారులు ఇంటింటికీ తిరిగి స్టిక్కర్స్‌ను అతికించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రమేశ్, ఎంపీవో రమేశ్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

ఇంద్రవెల్లి, నవంబర్ 6 : దస్నాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని జెండాగూడలో అధికారులు చేపడుతున్న కుటుంబ సర్వేను డీఆర్డీవో సాయన్న పరిశీలించారు. ఇంటింటికీ తిరుగుతూ సర్వే అధికారులు అంటించిన స్టిక్కర్లను పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. ఇంద్రవెల్లిలో కుటుంబ సర్వేను తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్ పరిశీలించారు. ఇక్కడ ఈవో సంజీవరావ్, ఈజీఎస్ ఏపీవో జాదవ్ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి దుర్గయ్య ఉన్నారు.

బోథ్, నవంబర్ 6: కుచులాపూర్ గ్రామంలో నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ సర్వేను ఎంపీడీవో రమేశ్ పరిశీలించారు. ఇంటింటికీ వెళ్లి సర్వే తీరును పరిశీలించారు. ఆయన వెంట ఎంపీవో జీవన్ రెడ్డి, ఏపీఎం మాధవ్, పంచాయతీ కార్యదర్శి అశోక్, మండల సమైక్య అధ్యక్షురాలు ప్రమీల ఉన్నారు.

తాంసి(భీంపూర్), నవంబర్ 6 : భీంపూర్ మండలంలోని 26 గ్రామ పంచాయతీల్లో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను అధికారులు నిర్వహించారు. కరంజి(టీ)లో ఎస్‌జీటీ మూగ ప్రనూష, కార్యదర్శి లోకేశ్, సిబ్బంది అశోక్, రవి, విఠల్ పాల్గొన్నారు.

తాంసి, నవంబర్ 6: కప్పర్ల గ్రామంలో పంచాయతీ కార్యదర్శి భూక్యా నరేశ్ ఇంటింటికీ తిరుగుతూ సమగ్ర కుటుంబ సర్వేపై సమాచారం సేకరించారు. కార్యక్రమంలో కారోబారి అల్లూరి అశోక్ పాల్గొన్నారు.

తలమడుగు, నవంబర్ 6: మండలకేంద్రంలో సమగ్ర కుటుంబ సర్వేను మండల ప్రత్యేకాధికారి గజానంద్ ప్రారంభించారు. సర్వేలో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రశేఖర్, ఎంఈవో వెంకట్‌రావ్, గ్రామ పెద్ద కాటిపెడి శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి గజానంద్, ఎన్యుమరేటర్లు కృష్ణయ్య, కృష్ణ, చైతన్య పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి

బోథ్, నవంబర్ 6: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుంటూ మహిళలు ఆర్థికంగా ఎదగాలని బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ అన్నారు. బుధవారం కుచులాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి స్టీల్ బ్యాంకు ప్రారంభించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి, ఎంపీడీవో రమేశ్, ఎంపీవో జీవన్ రెడ్డి, మహిళ సమైఖ్య అధ్యక్షురాలు ప్రమీల, భోజారెడ్డి, చంద్రమోన్, నారాయణ రెడ్డి, సురేందర్ యాదవ్, నర్సారెడ్డి పాల్గొన్నారు.

సర్వేకు సహకరించం..

నిర్మల్ చైన్‌గేట్, నవంబర్ 6 : రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సమగ్ర కుల గణన సర్వేకు సహకరించమని నిర్ణయం తీసుకున్నట్లు దిలావర్‌పూర్ గ్రామస్తులు పేర్కొన్నారు. ఈ మేరకు తహసీల్దార్, అధికారులకు వినతిపత్రం అందించారు. దిలావర్‌పూర్‌లో నిర్మిస్తున్న ఇథనాల్ ఫ్యాక్టరిని రద్దు చేయాలని కోరుతూ వినతిపత్రాలు ఇచ్చినా.. ప్రభుత్వం రద్దు చేయకపోవడంతో కుల గణన సర్వే బహిష్కరిస్తున్నట్లు గ్రామస్తులు పేర్కొన్నారు.

చెరువును పరిశీలించిన ఉట్నూర్ సబ్ కలెక్టర్

ఇంద్రవెల్లి, నవంబర్ 6 : డోంగర్‌గాం గ్రామ శివారులో చెరువుతో పాటు పంటలు సాగవుతున్న భూములను బుధవారం ఉట్నూర్ సబ్ కలెక్టర్ యువరాజ్ మర్మాట్ రెవెన్యూ శాఖ అధికారులతో పాటు మైనర్ ఇరిగేషన్ శాఖకు చెందిన అధికారులతో కలిసి పరిశీలించారు. చెరువు నిర్మాణంతో పాటు చెరువులో ముంపునకు గురైన భూముల వివరాలు, రైతుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. డోంగర్‌గాం గ్రామానికి చెందిన పెందూర్ శంకర్ అనే రైతు తన భూమి చెరువులో ముంపునకు గురైందని, భూమికి పరిహారం ఇవ్వాలని కోరుతూ ప్రజావాణిలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో అధికారులు విచారణ చేశారు. విచారణ చేసిన పూర్తి వివరాలు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తున్నట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఉట్నూర్ ఆర్డీవో కార్యాలయం ఏవో భీంరావ్, మైనర్ ఇరిగేషన్ ఏఈ ప్రవీణ్‌కుమార్, డీఐఏ రామేశ్వర్, ఆర్ఐ కవిత, రైతులు పాల్గొన్నారు.

ఉపాధి కల్పన కార్యాలయంలో జాబ్ మేళా

ఎదులాపురం, నవంబర్ 6 : ప్రైవేట్ రంగంలో అందివచ్చిన అవకాశాలను అందిపుచ్చుకుంటూ యువత ఉన్నతంగా ఎదగాలని జిల్లా ఉపాధి కల్పన అధికారిణి మిల్కా సూచించారు. బుధవారం ఆదిలాబాద్‌లోని ఉపాధి కల్పన కార్యాలయ ఆవరణలో కేఎల్ గ్రూప్ సంస్థలో సూపర్‌వైజర్, హెల్పర్స్ కోసం జాబ్‌మేళా నిర్వహించారు. నిరుద్యోగులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. వారి ధ్రువపత్రాలను పరిశీలించారు. త్వరలో వారికి హైదరాబాద్‌లోని మేడ్చల్‌లో గల కేఎల్ గ్రూప్ వేర్ హౌజ్‌లో ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని కంపెనీ ప్రతినిధి అశోక్ తెలిపారు. కార్యాలయ సిబ్బంది గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

కాకతీయ యూనివర్సిటీ క్రికెట్ జట్టు ఎంపిక పోటీలు

ఎదులాపురం, నవంబర్ 6: మంచిర్యాలలోని బాలుర జడ్పీ ఉన్నత పాఠశాలలో ఈ నెల 9వ తేదీన ఉదయం 9 గంటలకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కాకతీయ యూనివర్సిటీ క్రికెట్ జట్టు ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు కేయూ స్పోర్ట్స్ బోర్డ్ కార్యదర్శి డాక్టర్ అంకయ్య, పోటీల నిర్వాహకుడు పీడీ నూనె శ్రీనివాస్, కె.శ్రీనివాస్ తెలిపారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని డిగ్రీ, పీజీ, ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన బాలురు అర్హులని పేర్కొన్నారు. ఎంపిక పోటీలకు హాజరయ్యే విద్యార్థులు యూనివర్సిటీకి చెల్లించిన దరఖాస్తు రసీదు, కళాశాల గుర్తింపు కార్డు, బోనాఫైడ్ పత్రం, ఆధార్ కార్డ్, ప్రవేశ నమూనా పత్రం, రెండు ఫొటోలు వెంట తీసుకురావాలని సూచించారు.

సైబర్ క్రైమ్‌పై అవగాహన

ఎదులాపురం, నవంబర్ 6 : ఆదిలాబాద్‌లోని సీనియర్ సిటిజన్స్ కార్యాలయంలో సైబర్ క్రైమ్‌పై అవగాహన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సైబర్ క్రైమ్ డీఎస్పీ హసీబుల్లా మాట్లాడుతూ సీనియర్ సిటిజన్లకు ప్రసూత సమాజంలో సైబర్ క్రైమ్ నేరగాళ్లు ఉపయోగిస్తున్న తీరును వివరించారు. సైబర్ క్రైమ్ పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. 1930 సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నంబర్‌ను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో వయోవృద్ధుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు డాక్టర్ దేవీదాస్ దేశ్ పాండే, విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, సైబర్ క్రైమ్ సిబ్బంది సంతోష్, ఏసుదాస్ సిబ్బంది పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ఎదులాపురం,నవంబర్ 6 : సెంట్రల్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్(సీడబ్ల్యూసీ) కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి, సంఘం జిల్లా అధ్యక్షుడు సిర్ర దేవేందర్ డిమాండ్ చేశారు. బుధవారం ఆదిలాబాద్‌లోని సీడబ్ల్యూసీలో హమాలీ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు అన్నపుర్ణే సంబాజీ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. పలు సమస్యలపై మార్క్‌ఫెడ్ డీఎంకు వినతిపత్రం అందజేశామని తెలిపారు. కార్యక్రమంలో ఇంకో ముఖడ్ ధామ్ దస్తగిరి ఏ గోపాల్, ప్రేమ్‌దాస్, పరమేశ్వర్, రాజు, సంతోష్, ప్రవీణ్ పాల్గొన్నారు.

నాణ్యమైన ఆహార పదార్థాలను వడ్డించాలి

నిర్మల్ అర్బన్, నవంబర్ 6: హోటళ్లలో వినియోగదారులకు నాణ్యమైన ఆహార పదార్థాలను వడ్డించాలని పట్టణ సీఐ ప్రవీణ్ కుమార్ అన్నారు. ఇటీవల నిర్మల్‌లోని గ్రిల్ 9 హోటల్‌లో కలుషిత ఆహారం తిని మృతి చెందడంతో బుధవారం పట్టణ హోటల్ యజమానులతో పోలీస్ స్టేషన్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు హోటల్‌లో పరిసరాలను, కిచెన్లను నిత్యం శుభ్రంగా ఉంచాలని, రెండు, మూడు రోజుల పాటు ఫ్రిజ్‌లలో నిల్వ ఉంచిన ఆహార పదార్థాలను వండకూడదని అన్నారు. నాసిరకం వస్తువులు, కలర్స్‌తో వంటలు వండవద్దని హెచ్చరించారు. కార్యక్రమంలో హోటల్ యజమానులు పాల్గొన్నారు.

పత్తి కొనుగోలు ప్రారంభం

బేల, నవంబర్ 6: బేలలోని సబ్ మార్కెట్ యార్డులో పత్తి కొనుగోలును బుధవారం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సవాపురే విలాస్ పాటిల్ డైరెక్టర్‌తో కలిసి ప్రారంభించారు. మొదటి రోజూ తేమ శాతం ఎక్కువగా వచ్చిన బండ్లకు సీసీఐ కొనుగోలుకు నిరాకరించారు. దీంతో రైతులు, సీసీఐ అధికారుల మధ్య కొంత వాగ్వాదం జరిగింది. చివరికి ప్రైవేట్ వ్యాపారస్తులు రూ.7030తో కొనుగోలు చేస్తామని ముందుకు వచ్చారు. కార్యక్రమంలో నాయకులు, రైతులు పాల్గొన్నారు.

డీఎస్సీలో ఉపాధ్యాయుడిగా నియమితులైన అభ్యర్థి సర్టిఫికెట్స్ చల్లదు

బేల, నవంబర్ 6 : బేలలోని మండల విద్యాధికారికి బుధవారం ఆదివాసీ సంక్షేమ పరిషత్ మండలాధ్యక్షుడు సిడాం నందుకుమార్ కాంగార్పూర్‌లో ఇటీవల డీఎస్సీ ద్వారా నియమితులైన ఉపాధ్యాయుని సర్టిఫికెట్స్ చల్లదని వినతి పత్రం అందజేశారు. నకిలీ ధ్రువీకరణ పత్రాలను చూపించి మరాఠి మీడియంలో ఉపాధ్యాయ ఉద్యోగం సాధించారాని వెంటనే విచారణ చేపట్టాలని కోరారు. ఉపాధ్యాయుడు అభ్యసించిన ధ్రువీకరణ పత్రాల ఆధారాలు తమ దగ్గర ఉన్నాయని అన్నారు. కార్యక్రమంలో ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఉపాధ్యక్షుడు శంకర్ పాల్గొన్నారు.

రాష్ట్ర సమావేశంను విజయవంతం చేయాలి

ఉట్నూర్, నవంబర్ 6: ఉట్నూర్‌లోని కుమ్రం భీం ప్రాంగణంలో ఈ నెల 10వ తేదీన నిర్వహించనున్న ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర కమిటీ సర్వసభ్య సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి సెడ్మాకి రామారావు పిలుపునిచ్చారు. ఆదివాసీ సంక్షేమ పరిషత్ అనుబంధ సంఘాలైన టీచర్స్ అసోసియేషన్, విద్యార్థి సంఘం, మిగతా సంఘాల నాయకులు ఉదయం 10 గంటలకు హాజరుకావాలని కోరారు. సమావేశంలో నాయకులు ఉమేశ్, శంభు, వినోద్, ప్రభాకర్ పాల్గొన్నారు.

దివ్యాంగుల ఉపకరణాల లబ్ధిదారుల ఎంపిక జాబితా విడుదల

నిర్మల్ చైన్‌గేట్: నవంబర్ 6 : నిర్మల్ జిల్లాలోని దివ్యాంగులు 2023-24 సంవత్సరానికి గాను పలు ఉపకరణాల కొరకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ఎంపిక జాబితాను విడుదల చేసినట్లు జిల్లా అదనపు కలెక్టర్, ఇన్‌చార్జి జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఫైజాన్ అహ్మద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మహిళా శిశు, వయోవృద్ధులు, దివ్యాంగులు, ట్రాన్స్‌జెండర్స్ సంక్షేమ శాఖ, తెలంగాణ దివ్యాంగుల సహకార సంస్థ ద్వారా దివ్యాంగులకు సంబంధించిన రెట్రోఫిట్టెడ్ మోటర్ వెహికల్(5) కొరకు దరఖాస్తు చేసుకున్నట్లు పేర్కొన్నారు. ఎంపికైన లబ్ధిదారుల జాబితా నిర్మల్ జిల్లా వెబ్‌సైట్ http://nirmal.telangana.gov.in నందు, నిర్మల్ జిల్లా సంక్షేమ కార్యాలయంలోని నోటీస్‌బోర్డు నందు పొందుపరిచినట్లు ఆయన పేర్కొన్నారు. ఇతర వివరాలకు కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

భూగర్భ జలాలు సంరక్షించాలి

నిర్మల్ చైన్‌గేట్, నవంబర్ 6: భూగర్భ జలాలను పరిరక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందని భూగర్భ జలశాఖ ఉప సంచాలకుడు శ్రీనివాస్‌బాబు అన్నారు. బుధవారం సోఫినగర్‌లోని గురుకుల బాలికల పాఠశాలలో భూగర్భ జలాల ప్రాముఖ్యతపై అవల్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, డ్రాయింగ్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డానియల్, హైడ్రాలజిస్ట్‌లు సుహాసిని, చంద్రశేఖర్, వ్యవసాయ శాఖ అధికారులు వినోద్, అరుణ్, సిబ్బంది పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

సారంగాపూర్, నవంబర్ 6: జాం గ్రామంలో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం మార్కెట్ కమిటీ చైర్మన్ అబ్దుల్ హదీ, తహసీల్దార్ శ్రీదేవి ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

దస్తురాబాద్, నవంబర్ 6 : మున్యాల, మున్యాల గొండు గూడెం, పెద్దూర్, దేవునిగూడెం, రాంపూర్, చెన్నూర్, గొడిసేర్యాల గొండు గూడెం, ఎర్రగుంట, ఆకొండపేట, భూత్కూర్ గ్రామాల్లో డీఆర్‌డీఏ (ఐకేపీ), పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు ప్రారంభించారు. కార్యక్రమంలో చైర్మన్ రామడుగు శైలజరమేశ్ రావు, ఏపీఎం గంగాధర్, డైరెక్టర్లు, మండలాధ్యక్షులు మల్లేశ్, నరేశ్, సీసీలు, వీవోఏలు, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

సోన్, నవంబర్ 6: నిర్మల్ మండలం మేడిపెల్లి గ్రామంలోని ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీంరెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయశాఖ అధికారి వసంత్‌రావ్, ఏపీఎం బోసు, ఐకేపీ సభ్యులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

నర్సాపూర్(జీ), నవంబర్ 6 : నర్సాపూర్(జీ)లోని తహసీల్ కార్యాలయ ఆవరణలో తహసీల్దార్ శ్రీనివాస్ బుధవారం తొమ్మిది మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. నాయబ్ తహసీల్దార్ వాహిదుద్దీన్, ఆర్ఐ వేణుగ